క్లుప్తంగా

మహిళల్లో వ్యాపార నైపుణ్యాలను వెలికి తీయాలి

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): మహిళల్లో దాగి ఉన్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రైజ్ కేంద్రం విశేషంగా కృషి చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌పోను కలెక్టర్ శనివారం సందర్శించారు. పారిశ్రామిక యూనిట్ల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన 27 స్టాళ్లను పరిశీలించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. రైజ్ కేంద్రం ద్వారా మహిళలు తమ నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకునేలా ప్రోత్సహించడం, చిన్నస్థాయి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఎ.ఎస్.వి. నాంచారరావు, డీపీఎం ఎ.శ్రీనివాసరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని తదితరులు

సుగాలీ మహిళలపై కేసు

ఇబ్రహీంపట్నం: మంత్రి కొల్లు రవీంద్ర అనుచరుడు పామర్తి రాజేష్ తమతో పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపిస్తూ జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన కొందరు సుగాలీ మహిళలు శుక్రవారం జాతీయ రహదారిపై ర్యాలీ చేయడంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు పోలీసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కట్టుబడిపాలెంనకు చెందిన బాణావత్ రాజు నాయక్, తండ్రి రాముతో పాటు మరికొందరు సుగాలి కులాచార దుస్తులు ధరించి విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ గుడి వద్ద సారె సమర్పించేందుకు పాదయాత్రగా బయలుదేరి రోడ్డుపై బైఠాయించారు. విజయవాడ వైపు రోడ్డును దిగ్బంధించడంతో ట్రాఫిక్ స్తంభించింది. రోడ్డును దిగ్బంధించిన నేపథ్యంలో కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దుర్గగుడికి పోటెత్తిన భక్తులు

సారె సమర్పించేందుకు క్యూలో వేచివున్న భక్తులు

లక్ష్మీ గణపతి ప్రాంగణంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దశమి, రెండో శనివారం నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ దర్శనానికి శనివారం రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఉదయం పది గంటల నుంచి అంతరాలయ దర్శనం రద్దు చేసిన ఆలయ అధికారులు అన్ని దర్శన టికెట్ల విక్రయాలను సైతం నిలిపివేశారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. మరో వైపున అమ్మవారికి నిర్వహించిన అన్ని ఆర్జిత సేవల్లోనూ ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున ఖడ్గమాలార్చన, శ్రీచక్ర నవార్చన, చండీ హోమం, లక్ష కుంకుమార్చనతో పాటు సాయంత్రం పంచ హారతుల సేవలో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు.

ఆలయానికి చేరుకునే అన్ని మార్గాలు కిటకిట

వరస సెలువులు, ఆషాఢ సారె సంబరాలతో అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఘాట్‌రోడ్డు కేవలం దేవస్థాన బస్సులు, ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతించారు. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించే తరుణానికి అన్ని క్యూలైన్లలో భక్తులు భారీ సంఖ్యలో వేచి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లతో పాటు మహా మండపంలోని నాల్గో అంతస్తు వరకు, ఇటు ఘాట్‌రోడ్డులో ఓం టర్నింగ్ వరకు క్యూలైన్లు చేరాయి. స్కానింగ్ పాయింట్ వద్ద ఏసీ రంగారావు, ఆలయంలో డీఈఓ కిషోర్‌కుమార్, ఆలయ పర్యవేక్షకులు రద్దీని పర్యవేక్షించారు. ఆషాఢం ముగింపు దశకు చేరుకోవడంతో అమ్మవారికి సారెను సమర్పించే భక్తుల తాకిడి పెరిగింది.

హుష్.. గప్‌చుప్

- సొసైటీల్లో అక్రమాలపై చీకటి పడగ
- విచారణ పేరుతో కాలయాపన
- సొమ్ము రికవరీలోనూ అశ్రద్ధ
- కలవపాముల, వీరవల్లి సొసైటీల్లో కొలిక్కిరాని వ్యవహారం

వీరవల్లి మొఖాసా సొసైటీ

ఉయ్యూరు: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అక్రమాలకు కేరాఫ్‌గా మారాయి. రైతులకు వెన్నుదన్నుగా నిలిచి సేవలు అందించాల్సిన కొన్ని సొసైటీల్లో సిబ్బంది, చైర్మన్‌లు కుమ్మక్కై అన్నదాత వెన్నువిరుస్తున్నారు. రైతులు దాచుకున్న సొమ్మును అడ్డదారుల్లో కొల్లగొడుతున్నా అధికారుల చర్యలు మాత్రం శూన్యంగా మారాయి. కో ఆపరేటివ్ సొసైటీ ఉన్నతాధికారుల నిర్లిప్తతతో సొసైటీ అక్రమాలపై చీకటి పడగలు కమ్ముకున్నాయి. ఫలితంగా సహకార సంఘాల భద్రత పెనుసవాల్‌గా మారింది.

నత్తనడకన విచారణ

ఉయ్యూరు మండలంలోని కడవకొల్లు శివారు వీరవల్లి మొఖాసా సొసైటీలో నిధుల గోల్‌మాల్‌పై విచారణ కొనసాగుతూ ఉంది. రూ 62.38 లక్షలు అక్రమాలు బయటపడ్డా చర్యలు లేవు. సొసైటీ సీఈఓ హేమ సొమ్ము తిరిగి చెల్లిస్తానని లేఖ ఇవ్వటం, ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగి రోజులు గడుస్తున్నా రైతులు, డిపాజిట్‌దారుల సొమ్ముపై అధికారులు ఇంత వరకూ లెక్కలు తేల్చ లేదు. నిత్యం రైతులు సొసైటీకి వచ్చి తమ డబ్బులు సంగతి తేల్చాలని అడుగుతున్నా దాటవేత ధోరణితో కప్పిపుచ్చుతున్నారు. అక్రమాల బాగోతం చిట్టా పెరుగుతుండటంతో అధికారుల్లో కలవరం నెలకొంది. సొసైటీ విషయంలో అక్రమాలు తేల్చాలని, తన సంతకాన్ని కూడా ఫోర్జరీ చేశారని ప్రస్తుత సొసైటీ చైర్మన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

కలవపాములలో చర్యలు శూన్యం

కలవపాముల సొసైటీలో దాదాపు కోటి రూపాయల వరకూ అక్రమాలు జరిగినట్లు సమాచారం. మూడునెలల క్రితం సొసైటీ సీఈఓ రోజారమణి అక్రమాలకు పాల్పడ్డారని, పాలకవర్గం ఫిర్యాదు చేయటంతో అధికారులు విచారణ జరిపారు. రూ.85.92 లక్షలు అవకతవకలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధారించారు. సీఈఓ రోజారమణిపై సస్పెండ్ వేటు వేశారు. అయితే నెలలు గడుస్తున్నా సొమ్ము రికవరీ జాడ లేదు. అక్కడి రైతులు, డిపాజిట్‌దారులు తమ సొమ్ములు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నా దాటవేతధోరణి కనిపిస్తోంది. ఉన్నతాధికారులు మహాజన సమావేశం నిర్వహించి తీర్మానం చేసి పంపాలని చెప్పటంతోనే సరిపుచ్చారు. మండలంలోని కాటూరు కేడీసీసీ బ్రాంచి పరిధిలోని రెండు సొసైటీల్లో అక్రమాల బాగోతం చోటుచేసుకోవటం గమనార్హం.

బ్లడ్ బ్యాంక్‌కు ఎస్ఎంసీ పూర్వ విద్యార్థుల సాయం

రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలు అందచేత

బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, రఘునందన్, ఏడుకొండలరావు, అమ్మన్న

లబ్బీపేట(విజయవాడతూర్పు): సిద్ధార్థ వైద్య కళాశాల(ఎస్ఎంసీ) పూర్వ విద్యార్థుల సహకారంతో జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్‌ను ఆధునికీకరించారు. పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ అమ్మన్న ఆధ్వర్యంలో రూ.75 లక్షల విరాళాలు సేకరించి బ్లడ్ బ్యాంకులో 15 అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చారు. ఆధునికీకరించిన బ్లడ్ బ్యాంక్‌ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకున్న సంస్థకు పూర్వ విద్యార్థులు సేవలందించడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో రోగులకు వేగవంతమైన, సురక్షితమైన వైద్య సేవలు అందుతాయన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు మాట్లాడుతూ.. విరాళంగా అందించిన పరికరాల్లో 'స్టెరైల్ కనెక్టింగ్ డివైజ్' చిన్న పిల్లలకు అవసరమయ్యే కొద్దిపాటి రక్తాన్ని కూడా తక్కువ మోతాదులో, అత్యంత సురక్షితమైన పద్ధతిలో సరఫరా చేయవచ్చన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇలాంటి పరికరాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ డాక్టర్ అమ్మన్న, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక

మచిలీపట్నం అర్బన్: క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న అమరావతి చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు శనివారం మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఝాన్సీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి 224 మంది బాలబాలికలు ఉత్సాహంగా ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. అండర్–17, అండర్–23 బాలురు, బాలికల విభాగాల్లో 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, ఐదు కిలోమీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, జావెలిన్‌త్రో, షాట్‌పుట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది క్రీడాకారులను అండర్–17, 12 మంది క్రీడాకారులను అండర్–23 విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఝాన్సీలక్ష్మి తెలిపారు.

ఇద్దరు బాలికలపై లైంగిక దాడి

ఇద్దరు యువకులపై పోక్సో, లైంగిక దాడి కేసులు

పెడన: కృష్ణా జిల్లా పెడన మండలంలోని బల్లిపర్రు గ్రామంలో ఉన్న ఓ బాలికల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు అదృశ్యం కావడం, వారిని గుర్తించిన పోలీసులు క్షేమంగా విద్యా సంస్థకు చేర్చడంతో కథ సుఖాంతమైందని అంతా అనుకున్నారు. పోలీసుల విచారణలో ఈ అదృశ్యం వెనుక ఇద్దరు యువకుల ప్రమేయం ఉందని, వారు బాలికలపై లైంగికదాడి చేసినట్లు తేలింది. దీంతో వారిపై పోక్సో, లైంగికదాడి కేసులను శనివారం నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. ఈ నెల ఆరో తేదీన పాఠశాల నుంచి అదృశ్యమైన ఇద్దరు బాలికలు మచిలీపట్నంలోని కోనేరుసెంటరుకు చేరుకున్నారు. అనంతరం బందరు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మద్దాల శ్యామ్‌కిరణ్‌కు ఫోన్ చేశారు. బాలికల విషయం తెలుసుకున్న శ్యామ్‌కిరణ్ శారదానగర్‌కు చెందిన స్నేహితుడు ఆటో డ్రైవర్ కొక్కిలిగడ్డ సిద్దును వెంటతీసుకువెళ్లాడు. కోనేరుసెంటరులో ఉన్న ఇద్దరు బాలికలను వారిద్దరూ ఆటోలో ఎక్కించుకుని బందరు మండలం రుద్రవరం గ్రామంలోని టిడ్కో గృహాల వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఖాళీగా ఉన్న ఒక ఫ్లాట్‌లోకి బాలికలను తీసుకువెళ్లి ఇరువురు యువకులు వారిపై లైంగికదాడికి పాల్పడ్డారు. అనంతరం బాలికలను రుద్రవరం తీసుకెళ్లి ఒక బాలిక ఇంటి సమీపంలో వారిని విడిచిపెట్టారు. మరుసటి రోజు ఒక బాలిక అస్వస్థతకు గురి కావడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు నిలదీయగా ఆ బాలిక జరిగిన విషయం చెప్పింది. కుటుంబ సభ్యులు బాలికను తీసుకుని పోలీసులకు వద్దకు వెళ్లారు. బాలికలపై లైంగిక దాడి జరిగినట్లు గుర్తించిన పోలీసులు ఇద్దరు ఆటో డ్రైవర్లపై పోక్సో, లైంగికదాడి కేసు నమోదు చేసినట్లు పెడన పోలీసులు తెలిపారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు వారు పేర్కొన్నారు.

రేపు పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నగరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరేందుకు సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం.విజయసారథి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తొలి రెండు విడతల కౌన్సెలింగ్‌లలో మిగిలిన సీట్లను ఈ స్పాట్ అడ్మిషన్లలో భర్తీ చేస్తామని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, పాలిసెట్ – 2026 పరీక్ష రాసిన, రాయని వారు పాల్గొనవచ్చని సూచించారు. అభ్యర్థులు సోమవారం ఉదయం పది గంటలకు తమ విద్యార్హతా ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో కళాశాలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

హోమ్ ట్యూషన్ టీచర్ అనుమానాస్పద మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): అనుమానాస్పదస్థితిలో హోమ్ ట్యూషన్ టీచర్ ఓ లాడ్జిలో మృతిచెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పెనమలూరు మండలం, తాడిగడపకు చెందిన లక్ష్మీపురపు వెంకటరమణ, కుటుంబరావు (59) భార్యాభర్తలు. వారి కుమార్తెకు వివాహమై సౌత్ఆఫ్రికాలో ఉంటుండగా, కుమారుడు బెంగళూరులో ఐటీ ఉద్యోగం చేస్తున్నాడు. భార్యాభర్తలిద్దరూ హోమ్ ట్యూషన్లు చెప్పుకొని జీవిస్తున్నారు. కుటుంబరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల నాలుగున ట్యూషన్ చెప్పడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. శనివారం ఉదయం 6:30 గంటల సమయంలో కృష్ణలంక ఫీడర్‌రోడ్డులో బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జి సిబ్బంది వెంకటరమణకు ఫోన్‌చేసి కుటుంబరావు శుక్రవారం ఉదయం తమ వద్ద రూమ్ తీసుకున్నారు, అద్దె చెల్లించాలని చెప్పారు. తన భర్త మూడు రోజులుగా ఇంటికి రాకపోవడంతో అతను కనిపించడంలేదని పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశానని వెంకటరమణ బదులిచ్చారు. అనంతరం పకీర్‌గూడెంలో నివసించే కుటుంబరావు సోదరుడు వెంకట సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. ఆయన లాడ్జి వద్దకు వెళ్లి చూడగా కుటుంబరావు తీసుకున్న రూమ్ తలుపులు వేసి లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. తలుపులను పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా కుటుంబరావు విషం తాగి బెడ్‌పై పడి ఉన్నాడు. అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని అతడిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెథని మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ షాహెన్షా హుస్సేన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 99891 79786
ఆస్తి తనిఖీ కొరకు : 94945 26440

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీమతి వీటా మార్గరెట్, భర్త: వి.విజయకుమార్, టి.ఎఫ్.3, శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, డోర్ నెం.14-99, వెలగపూడివారి వీధి, యనమలకుదురు, విజయవాడ-520007, 2) శ్రీ వీటా విజయకుమార్, తండ్రి: వి.సాంబశివరావు, టి.ఎఫ్.3, శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ, డోర్ నెం.14-99, వెలగపూడివారి వీధి, యనమలకుదురు, విజయవాడ-520007. వారు డిమాండ్ నోటీసు తేది.05-07-2021 ప్రకారం తేది.05-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.47,76,187/- (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.06.07.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది: 31-08-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ పరిధి, పెనమలూరు మండలం, యనమలకుదురు, తాడిగడప, డొంక రోడ్డు, సమీప డోర్ నెం.12-1, ఆర్‌యస్ నెం.104/3, 4లో 88.66 చ॥గ॥లు లేదా 74.131 చ॥మీ॥ల విస్తీర్ణంలో గల ఇల్లు శ్రీమతి వీటా మార్గరెట్, భర్త: వి.విజయ కుమార్ గారికి చెందినది. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.6720/2015, తేది.19-10-2015, పటమట ఎస్ఆర్‌ఓ ప్రకారం). హద్దులు: తూర్పు: కంఠగుంట వెంకటేశ్వర రెడ్డి గారి ఆస్తి-21.0 అ॥లు, దక్షిణం: నభిగారు, సీత గార్ల ఆస్తి-38.0 అ॥లు, పడమర: పంచాయితీ రోడ్డు-21.0 అ॥లు, ఉత్తరం: ఇతరుల ఆస్తి-38.0 అ॥లు.

రిజర్వు ధర : రూ.41,00,000/- ధరావత్తు : రూ.4,10,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ మున్న నాగరాజు, తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం. 1-157ఎఫ్, వల్లూరు, కృష్ణాజిల్లా - 521329. వారు డిమాండ్ నోటీసు తేది.08-07-2021 ప్రకారం తేది.07-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.31,70,359/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల డెబ్బై వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.08.07.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.31-08-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధి, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన తాడిగడప గ్రామ రీ సర్వే నెం.92/1రు దాఖలా స్థిరాస్తికి హద్దులు: తూర్పు : రంగినేని లలిత గారి ఆస్తి - అ.33.09 లు, దక్షిణం : చదలవాడ వెంకటేశ్వరరావు గారి ఆస్తి - అ.58.0 లు, పడమర: పంచాయితీ రోడ్డు - అ.33.7 లు, ఉత్తరం : మేడసాని మంజులత గారి ఆస్తి - అ.120.7 లు.,
యీ నాలుగు హద్దుల మధ్యస్థం చ.గ.190లు లేక చ.మీ.158.85ల్లు స్థలములో అవిభాజ్యపు హక్కునకు రాగల చ.గ.24లు లేక చ.మీ.20.067 ల్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ...
బి-షెడ్యూలు: సదరు పై ఎ-షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించబడిన రాజ్యలక్ష్మీ రెసిడెన్సీ అను పేరు గల గృహసముదాయములోని ఫస్ట్ ఫ్లోరులోని ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్.1రు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.10180/2019, తేది. 20.11.2019 ప్రకారం శ్రీ మున్న నాగరాజు, తండ్రి: నాగేశ్వరరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : కారిడార్ కొంత, ఓపెన్ టు స్కై కొంత, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్.2, ఉత్తరం : మెట్లు, లిఫ్ట్, కారిడార్.
యీ నాలుగు హద్దుల మధ్య చ.అ.750లు ప్లింతేరియాలోని (బాల్కానీ ఏరియాతో సహా) ఫ్లాటున్నూ, చ.అ.50లు టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో సహా అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.16,00,000/- ధరావత్తు : రూ.1,60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

3 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ జూలపల్లి చంద్రశేఖర్, తండ్రి : జె. నాగేశ్వరరావు, డోర్ నెం.6-15/1, ఫ్లాట్ నెం.ఎస్-4, ఉపేందర్ టవర్స్, ఎక్సైజ్ ఆఫీస్ రోడ్డు, ఎస్ఆర్ సెంటర్, ప్రసాదంపాడు, ఎనికేపాడు, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా - 521108. వేరొక చిరునామా: సమీప డోర్ నెం.4-111, ఫ్లాట్ నెం.101, గ్రౌండ్ ఫ్లోర్, ఇబ్రహీంపట్నం, ఎన్టీఆర్ జిల్లా-521456. వారు డిమాండ్ నోటీసు తేది.02-09-2025 ప్రకారం తేది.02-09-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.88,58,158/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల నూట యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.03.09.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.31-08-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఇబ్రహీంపట్నం గ్రామ రీ సర్వే నెం.238/ఏ రు దాఖలా చ.గ. 580లు స్థలమున్నూ, రీ సర్వే నెం.240/1రు దాఖలా చ.గ.242లు స్థలమున్నూ, వెరశి భూమిపై ఏకఖండముగా యుండి 1వ పార్టీ వారికి పైన తెలిపిన విధముగా హక్కు గలిగిన చ.గ. 822లులో రోడ్డు క్రింద కొంత స్థలమును వదలగా మిగిలిన అపార్ట్‌మెంట్ బిల్డింగ్ నిర్మాణమునకు ఏర్పాటు చేసిన చ.గ. 738.888లు స్థలమునకు హద్దులు: తూర్పు : రోడ్డు - అ.70-0లు, దక్షిణం : పెద్ద బజారు - అ.85-0 లు, పడమర : మీరా బీబీ గారి తాలూకు స్థలం - అ.70-0 లు, ఉత్తరం : గల్లీ బజారు - అ.105-0 లు.
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 738.888 లు చ.మీ.617.8 ల్లు స్థిరాస్తి నివేశన స్థలము మాత్రములో అనిర్దిష్ట అవిభాజ్యపు చ.గ. 73.888లు లేక చ.మీ.61.78 ల్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ, మరియు
బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ-షెడ్యూలు దాఖలా మొత్తం స్థలము చ.గ.738.888లులో నిర్మాణములో గల "నందిని హైట్స్" అను పేరుతో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంటులోని గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాటు నెం.101 ఆస్తి ఇబ్రహీంపట్నం జెఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.3589/2019, తేది.25.07.2019 ప్రకారం శ్రీ జూలపల్లి చంద్రశేఖర్, తండ్రి : జె. నాగేశ్వరరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
యీ నాలుగు హద్దుల మధ్య చ.అ.1780లు ప్లింతేరియా గల ఫ్లాట్ కట్టడము, కామన్ ఏరియాస్, బాల్కానీలతో యున్నూ, స్టిల్ట్ ఫ్లోరు యందు చ.అ.100లు పార్కింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ 101 ఫ్లాటులో సహాయున్నూ...
[illegible]

రిజర్వు ధర : రూ.56,00,000/- ధరావత్తు : రూ.5,60,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 31-08-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:10-08-2026 నుండి 30-08-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, లాగిన్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ /నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : [illegible]
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 07-08-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస ట్యూటర్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940 [B-779857]

■ 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001). ✆ 99486 65678 [B-48]

Real Estate

FLAT FOR SALE

■ Poranki Prabhu Nagar: Premium Individual E/F New 3 BHK (Total 2500 S.Ft. & Plinth 1850 S.Ft. All Facilities ud77 Yards. ✆ 89789 14242 [B-773947]

■ Flat for sale. 402, A Block, Matrix Florence, 100 Ft. Road, 2070 S.Ft, UDS94, Near Kamineni Hospital, VJA. ✆ 94401 74807 [B-243]

■ రామవరప్పాడు, రాజుల బజారులో 2వ ఫ్లోర్‌లో కబోర్డ్స్‌తో 1 B/R ఫ్లాట్ రీసేల్. రేటు రూ. 15 లక్షలు. లిఫ్ట్ సౌకర్యం. ✆ 94901 84848 [B-1317147]

HOUSE FOR SALE

■ Indp House N/F, in 10/3 At Agrahram, Guntur, G+1, 5BHK Duplex House, 297 sq.yds Built Up Area 4320 sft. Ph: 8096434999. [HA-1630]

PLOT FOR SALE

■ శ్రీ భ్రమర ఎస్టేట్స్ హైట్స్ నందు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు 6 కి.మీ గూడవల్లి దగ్గర జక్కుల నెక్కలంలో 202 గ॥ అమ్మకం. ✆ 99087 67725, 94414 60190 [B-1317149]

■ గొల్లపూడి నందు 100, 300, 200 చ॥గ॥ గల ప్లాట్స్ వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకొనుటకు అనువైన ప్లాట్స్ అమ్మబడును. Cell ✆ 83096 51864 [B-3371]

■ నున్న డీ మార్ట్ బ్యాక్ సైడ్ లింగమనేని వెంచర్ నందు 200 చ॥గ॥ గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్రదించండి. ✆ 93464 44911 [B-3370]

■ గన్నవరం ఎయిర్ పోర్ట్ దగ్గరలో ఆత్కూరు మెయిన్ సెంటర్ హైవేకి 3వ బిట్టు తూర్పు ఫేస్ 350 చ॥గ॥ల ఇంటి స్థలం. ✆ 77801 34801, 97018 02868 [B-2850]

■ విజయవాడ భవానీపురం చర్చి స్ట్రీట్‌లో 150 గజాలు - 90 లక్షలు మరియు ఉయ్యూరు ఇళ్ళ సమీపంలో 80 సెంట్లు - 50 లక్షలు మాత్రమే ✆70135 92689 [B-217]

■ మచిలీపట్నం నూరి నగర్, బ్రహ్మంగారి గుడి దగ్గరలో య. 2.07 సెంట్లు వెంచర్లకు అనువైన ఇండ్ల మధ్య ఉన్న పొలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి ✆ 93985 68125 [B-802312]

■ VJA పటమట చిన్న వంతెన సెంటర్ NSM స్కూల్ రోడ్డులో 299.4 చ. గజాల స్థలము అమ్మకమునకు కలదు. రెడీ టు కన్‌స్ట్రక్షన్. ✆ 8885 222 524 [B-1317138]

■ విజయవాడ దగ్గర ముస్తాబాద్‌లో ప్రధాన రోడ్డుకు అతి సమీపంలో 8/4 సెంట్లు ఇంటి స్థలము అమ్మబడును. ఫోన్: 77022 65446 [SCA26013861]

TO-LET COMMERCIAL

■ బందరు రోడ్డుకి దగ్గరలో 5 ఫ్లోర్స్ బిల్డింగ్, 9000 S.Ft. హాస్టల్స్, హాస్పిటల్స్, విడిదిల్లులకు అద్దెకు కలదు. ✆ 93464 82022, 92464 82022. [B-243]

Services

BUSINESS SERVICES

■ ఇల్లు కొనుటానికి, ఇంటి మీద లోన్స్ 5 లక్షల నుండి 20 CR వరకు. విజయవాడ నుండి 100 కి.మీ. వరకు. Arthanova Financial Services. ✆ 95057 57254 [B-1317148]

BUSINESS OFFER

■ [illegible] ✆ 83001 72408, 93930 68546 [V- 3007]

FURNITURE FOR SALE

■ విజయవాడ, ఆఫీసులకు ఉపయోగపడే కుర్చీలు, సోఫాలు, టేబుల్స్, ఇతర ఫర్నిచర్ అమ్మకానికి కలవు. సంప్రదించండి. ✆ 99126 02024 [B-1317268]

Wanted

■ VJA బెనిజ్ సెంటర్ మొబైల్ షాప్‌లో సాంగ్స్ & మూవీస్ డౌన్‌లోడ్ చేయడానికి అనుభవం గల 25 సం. లోపు 2 M కావలెను. ఇంటర్వ్యూ 9, 10, 11/8. ✆ 99669 91342 [B-803405]

■ పటమటలోని ప్రముఖ జిరాక్స్ షాప్ నందు పనిచేయుటకు జిరాక్స్ మరియు డిటిపి ఆపరేటర్లు స్త్రీ/పు కావలెను. సంప్రదించండి. ✆ 98480 75173. [B-803406]

■ Wanted Experienced Social Teacher for 7th to 10th. Sing Nagar, Payakapuram, Vijayawada-15. Contact ✆ 83091 22705 [B-1317267]

■ విజయవాడలోని ప్రముఖ సిమెంట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సివిల్ ఇంజనీర్లు M/F కావలెను. అర్హత: M.B.A. or Civil Engineering. ✆ 92464 75133 [B-1317270]

■ ప్రముఖ సర్జికల్ షాపు నందు పని చేయుటకు Staff (Male) కావలెను. సంప్రదించండి: ✆ 93900 85121, 98483 37979 [B-262]

■ నూజివీడు వద్ద పట్టిగుడిపాడు స్పిన్నింగ్ మిల్లులో పనిచేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను అర్హత టెన్త్ వ: 22-45, మంచి జీతం. PF, ESI కలవు. ✆ 94418 53786 [B-779850]

■ ప్రసాదంపాడు, విజయవాడ సిటీలోని అన్ని ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం: 10-18 వేలు. ✆ 92472 71222 & 96423 13999. [B-251]

■ మురళి రిసార్ట్ పోరంకి విజయవాడ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, సెక్యూరిటీ గార్డ్, వెల్డర్, ఆకర్షణీయమైన జీతం సంప్రదించండి.✆ 72888 85598 [B-543]

■ VJA, గవర్నర్‌పేట, A రాహుల్ జ్యూయలరీ నందు పనిచేయుటకు అనుభవం గల స్టాఫ్ అకౌంటెంట్స్ M/F కావలెను. అర్హత: ఇంటర్–డిగ్రీ. ✆ 86865 24607 [B-779856]

■ స్త్రీ/పు టెలీకాలర్స్, DTP, కంప్యూటర్ ఆపరేటర్స్, Youtube Makers, Marketing Executing Agent, Franchise, Good Income. ✆ 94401 57931 వసతి కలదు. [B-1095]

■ నున్న హాస్పిటల్‌లో ఇన్‌హౌస్ డ్యూటీ డాక్టర్ పోస్టుకు హోమియో /ఆయుర్వేదిక్ డిగ్రీ గలవారు మరియు నర్సింగ్ స్టాఫ్ కావలెను. Ph ✆ 99665 58612 [B-238]

■ ప్రముఖ చెదల నివారణ సంస్థలో పనిచేయడానికి సర్వీస్ బాయ్స్ కావలెను. వెహికల్ ఫోను తప్పనిసరి. జీతం: 12000/- to 15000/- ✆ 90594 36365 [B-1317145]

■ VJA టౌన్‌లో సెం॥గార్డ్స్ షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్స్, కాలేజీలో లేడీ సెం॥గార్డ్స్, Q: 10th, వ: 45 సం॥లు, ఆసక్తి గలవారు సంప్ర: 99513 87899 [G-472]

■ బుక్ వర్క్ నందు అనుభవం గల లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. జీతం: 30,000/- నుండి 35,000/- వరకు ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించగలరు. విజయవాడ. 99631 31354 [G-1657]

■ ఎన్టీఆర్ – కృష్ణజిల్లాలో బ్యాంకింగ్ అనుబంధ సంస్థలో కలెక్షన్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం + ఫ్రెషర్స్, సెల్: 99899 76578, 99667 74466 [NA-24600]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K-20K. Ph: 9640400073, 9160900024 [SCA26013732]

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని పెన్సిల్స్, కొవ్వొత్తులు తయారుచేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. 9640729906. [SCA26013731]

■ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో జావా డెవలపర్స్ వర్క్ చేయడానికి ఫీమేల్స్ అ. కా. ను. జీ: 36K to 45K వాట్సాప్. 86881 98487 [SCA26013752]

WANTED DISTRIBUTORS

■ మీ ఏరియాలో మా SFC Fried Chicken బ్రాండ్ ఫ్రాంచైజ్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. సెల్ : 9848857879, 7337522485 [NA-1304344]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ | సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

కృష్ణాజిల్లా :99516 02865 | ఎన్టీఆర్ జిల్లా : 79955 54534

మచిలీపట్నం, పెడన 9912220543 | అవనిగడ్డ 7995566983 | గుడివాడ 7995092115 | పామర్రు 9010577706 | కైకలూరు 9951602985 | నందిగామ 7995092114 | జగ్గయ్యపేట 9912220547 | మైలవరం, ఇబ్రహీంపట్నం 9010223734 | తిరువూరు 9951020399 | నూజివీడు 9912220544

ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 125/- + 5% GST